బెల్లంపల్లిరూరల్ : బుగ్గలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ శ్రీదేవి శ్రీరాములు, కమిటీ సభ్యులు

నెన్నెల : జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా దసరా

- జమ్మి చెట్ల వద్ద ప్రత్యేక పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

తాండూర్: మాదారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం, సర్పంచ్

తాండూరు, అక్టోబర్ 24 : అధర్మంపై ధర్మం విజయానికి ప్రతీకగా నిర్వహించిన విజయదశమి వేడుకలు తాండూరు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. శమీ, ఆయుధ పూజ నిర్వహించిన భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రజలు ప్రత్యేక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. జమ్మి ఆకును పట్టుకుని పెద్దలు, స్నేహితులకు పెట్టి ఆనందం పంచుకున్నారు. తాండూరు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాదారం టౌన్‌షిప్‌లో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మ వారి నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి అమ్మ వారి విగ్రహం ప్రత్యేక వాహనంపై అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. మాదారంలో జమ్మి చెట్టు వద్ద బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, సర్పంచ్ దరావత్ సాగరిక, ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి శమీ పూజ చేశారు. ఆ తర్వాత అమ్మ వారికి సైతం ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించారు. తాండూర్, మాదారం పోలీస్‌స్టేషన్‌లలో సీఐ కే శ్రీనివాసరావు, ఎస్ఐలు రాజశేఖర్, అశోక్ ఆయుద పూజ చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు శమీ పూజల్లో పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, అక్టోబర్ 24 : విజయదశమి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. శమీ, ఆయుధ పూజ నిర్వహించిన భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిచారు. జమ్మి చెట్లకు పూజలు చేసి ఆకును పట్టుకుని పెద్దలు, స్నేహితులకు పంచి పెట్టి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నెన్నెల మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మ వారికి విజయదశమిరోజు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మ వారి విగ్రహం ప్రత్యేక వాహనంపై అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయా గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్యామ్‌పటేల్ ఆయుధ పూజ చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు శమీ పూజల్లో పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, అక్టోబర్ 24 : కాసిపేట మండలంలో ఆయా గ్రామాల్లో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు. సోమగూడెం(బీ) గ్రామ పంచాయతీలోని శిశు మందిర్ క్రీడా మైదానంలో జమ్మి చెట్టుకు పూజలు చేసి దసరా వేడుకలను నిర్వహించగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమగూడెం(కే) గ్రామ పంచాయతీలోని ట్యాంక్ బస్తీలోని క్రీడామైదానంలో దసరా వేడుకలు నిర్వహించారు. ముత్యం పల్లిలో పాల పిట్టను చూడడానికి వెళ్లారు. జమ్మి చెట్టుకు పూజలు చేసి ఒకరికి ఒకరు జమ్మి ఆకును పెట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు. దేవాపూర్‌లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, అక్టోబర్ 24 : వేమనపల్లి మండలంలో సోమవారం దసరా పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, అక్టోబర్ 24 : మండలంలో సోమవారం ప్రజలు దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల వద్ద జమ్మి చెట్టుకు పూజలు చేసి ఒకరికి ఒకరు ఇచ్చుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లిరూరల్, అక్టోబర్ 24: బెల్లంపల్లి మండలంలో సోమవారం దసరా వేడుకల్లో భాగంగా పలు చోట్ల శమీ పూజలు ఘనంగా చేశారు. శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద చైర్మన్ మాసాడిశ్రీదేవిశ్రీరాములు ఆధ్వర్యంలో జమ్మిచెట్టుకు ప్రత్యేకంగా పూజలు చేశారు. చెడుపై మంచి సాధించిన విజయంగా దసరా వేడుకలను నిర్వహిస్తారని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకుంటూ శమీ పూజలు చేసినట్లు చైర్మన్ శ్రీదేవిశ్రీరాములు చెప్పారు. అనంతరం ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఒకరికొకరు జమ్మి పెట్టుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిల్లపల్లి స్వరూప, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా పెర్కపల్లి, చంద్రవెల్లి గ్రామాల్లో గ్రామస్తులు ఘనంగా శమీపూజలు నిర్వహించి దసరా వేడుకలను నిర్వహించారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, నాయకులు

బెల్లంపల్లి, అక్టోబర్ 24 : తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండుగ ప్రతీక అని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం రాత్రి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బెల్లంపల్లిబస్తీ పోచమ్మ చెరువు ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు ఆయన బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కాసిపేట : సోమగూడెంలో జమ్మి పూజ చేస్తున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్, గ్రామస్తులు

కాసిపేట : ట్యాంక్ బస్తీలో జమ్మి పూజ చేస్తున్న సర్పంచ్ సపాట్ శంకర్, గ్రామస్తులు

దుర్గామాతా నిమజ్జనోత్సవం

నెన్నెలలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

నెన్నెల, అక్టోబర్ 24 : దుర్గామాతా శరన్నవరాత్రుల్లో భాగంగా 9 రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి శోభాయాత్రలు మంగళవారం పలుచోట్ల అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు కుష్నపల్లి, ఆవుడం, చిత్తాపూర్ గ్రామాల్లో కొలువుదీరిన అమ్మవారికి వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా మేళతాళాలతో, భాజాభజంత్రీలతో ఊరేగించి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమ ఉత్సవంలో మహిళలు మంగళహారతులు, యువకుల నృత్యాలతో ఊరేగింపు కొనసాగింది.

తాండూర్‌లో..

తాండూర్, అక్టోబర్ 24 : దుర్గామాతా శరన్నవరాత్రుల్లో భాగంగా 9 రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి శోభాయాత్రలు మంగళవారం పలుచోట్ల అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శివాలయంలో, అచ్చలాపూర్, మాదారం త్రీ ఇంక్లైన్, కాసిపేట, రేచిని, కొత్తపల్లి గ్రామాల్లో కొలువుదీరిన అమ్మవారికి వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మేళతాళాలతో, భాజాభజంత్రీలతో ఊరేగించి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమ ఉత్సవంలో మహిళలు కోలాటాల ఆటలతో, యువకుల నృత్యాలతో ఊరేగింపు కొనసాగింది.

దుర్గామాతకు పూజలు

లక్కీడ్రా తీస్తున్న బోనగిరి నిరంజన్ గుప్తా

భీమిని, అక్టోబర్24 : భీమిని మండలంలోని చిన్నగుడిపేట్ గ్రామంలో దుర్గామాతకు మంగళవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్‌గుప్తా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పల్సర్ బైక్ లక్కీడ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్కీడ్రా తీయగా చెన్నపూర్‌కు చెందిన సిడాం గంగారాం విజేతగా నిలువడంతో ఆయనకు పల్సర్‌బైక్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలంతా ఐక్యంగా ముందుకుసాగాలి

- మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నరహరి

మాట్లాడుతున్న పరికిపండ్ల నరహరి

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 24: బీసీలంతా ఐక్యంగా ఉంటేనే అన్నిరంగాల్లో రాణిస్తారని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి అన్నారు. మంగళవారం మంచిర్యాలలోని ఎం కన్వెన్షన్ హాలులో తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నరహరి మాట్లాడుతూ అలయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్, ఐఎంఏ అధ్యక్షుడు పీ రమణ, శ్రీనివాస్. డాక్టర్ రాజ్‌కిరణ్, నల్ల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, రంగు రాజేశం, డాక్టర్ రఘునందన్, చిల్ల రమేశ్, కర్రె లచ్చన్న, జోగుల శ్రీదేవి, ఆకుతోట పద్మ, రహీమ్, మోయిన్, యాకూబ్, నరెడ్ల శ్రీనివాస్, మూగల మహేశ్, వైద్యభాస్కర్, పొట్టాల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.